# నన్ను క్షమించరూ?

## గుడిసేవ సుందర రామయ్య

"నమస్కారమండి!

తియ్యని కంఠం విన్పించగానే 'అప్పర్ బెర్త్' మీద బ్రీఫ్‌కేసు పెడుతున్న నేను ఉలిక్కిపడి వెనక్కి తిరిగి చూశాను ఎదురుగా అందమైన అమ్మాయి ఆకర్షణీయమైన ఆ చిరునవ్వు, చురుకైన ఆ కళ్ళు నాకు పరిచితమైనవిలా కన్పించాయి

గత జీవితపు పుటలను తిరగ వేయటానికి ప్రయత్నిస్తూంది నా మనసు

అంతలో ఆ అమ్మాయి మర్యాద కోసం లేచి నిలబడి ఎదురుగా వున్న సీటు చూపించి కూర్చోండి మాస్టారూ! అంది ఆమె సీటుకు ఎదురుగా కూర్చున్నాను

నన్నింకా గుర్తు పట్టలేదా మాస్టారూ? అంటూ నా చేతి వ్రేలికి వున్న ఉంగరం వైపు ఆమె చూపులను మరల్చింది

నేను నా వ్రేలికి వున్న ఉంగరం వైపు చూశాను

ఆమె ఇంకా అలానే చూస్తూండి పోయింది

అంతే!

ఆమెను గుర్తు పట్టాను

సుగుణ!

ఎంతలో ఎంత మారిపోయింది?

పది సంవత్సరాల క్రితం—

బందర్లో—

నేను అద్దెకున్న మేడ—

అనంతరామయ్యగారు—

అందాల సుగుణ—

నేను ఇంగ్లీషు పాఠాలు చెప్పటం—

పాఠం వినకుండా ఉంగరం వైపే సుగుణ చూసే చూపులు—అన్నీ గుర్తుకు వచ్చాయి

గుర్తుకు వచ్చావ్ నువ్వు సుగుణవు కదూ? అంటూ అలవాటు ప్రకారం నా చేయి ఆమె బుగ్గ వరకు వెళ్ళి ఆగిపోయింది

సారీ! అన్నాను

మీ చిలిపితనం మారలేదు! నవ్వింది సుగుణ

నువ్వు కూడా నా కంటికి చిన్నప్పటి అల్లరి సుగుణలానే కన్పిస్తున్నావ్! అన్నాను

బందర్లో సుగుణ వాళ్ళు మా ప్రక్క వాటాలోనే అద్దెకు వుండేవాళ్ళు వాళ్ళ నాన్నగారు పోస్టుమాస్టరుగా పని చేసేవారు అనంతరామయ్యగారు చాలా మంచి వ్యక్తి నేనంటే ఎంతో ఆప్యాయంగా చూసేవారు వాళ్ళకు సుగుణ ఒక్కర్తే సంతానం టెన్త్‌క్లాసులో ఇంగ్లీషు అర్థం కావటం లేదని నా దగ్గర ట్యూషన్‌కు వచ్చేది చిన్నప్పుడు సుగుణ చాలా అల్లరి చేసేది అందమైన పిల్ల ఏం చేసినా అందంగానే వుంటుంది అందుకనే కాబోలు సుగుణ నా వ్రేలికి వున్న ఉంగరాన్ని తన చేతుల్లోకి తీసుకొని చాలా బాగుంది మాస్టారూ! అని చిలిపిగా అల్లరి చేస్తుంటే నేను ప్రేక్షకునిలా చూస్తూండి పోయేవాణ్ణి కాని వారించేవాణ్ణి కాదు నేను అప్పుడే కొత్తగా ఉద్యోగంలో చేరిన రోజులవి! మా ఇంట్లో మరెవ్వరూ చిన్నపిల్లలు లేకపోవటం చేత సుగుణ అల్లరి చేస్తుంటే ఇంకా ఇంకా చూడముచ్చటగా వుండేది పగలంతా ఆఫీసులో పని చేసి వచ్చిన నా మనసుకు సుగుణ చిలిపితనం ఎంతో హాయిని కల్గించేది

ఏమండీ! అన్న ఆమె పిలుపుతో నా ఆలోచనలు ఆగిపోయాయి నేను తలెత్తి ఆమె ముఖంలోకి చూశాను

మీరేం చేస్తున్నారు? ఎక్కడ వుంటున్నారు?

పాత ఉద్యోగంలోనే వున్నాను ప్రస్తుతం మకాం విజయవాడ

మీరు చాలా మోసగాళ్ళండీ?

ఉలిక్కిపడి చూశాను

బందరు నుంచి బదిలీ అయి కాకినాడ వెళ్తూ మీరు నాకు ఏమని ప్రామిస్ చేశారు? వెళ్ళగానే లెటర్ వ్రాస్తానన్నారు ఇంతవరకు మీరు ఉత్తరం రాయలేదు!

సారీ ఉద్యోగం హడావుడిలో పడి

నన్ను మర్చిపోయారు కదూ? కాని మాస్టారూ?

మిమ్మల్ని ఎన్నడూ మర్చిపోలేదండి నేనే కాదు మానాన్నగారు కూడా తరచుగా మిమ్మల్ని తల్చుకొనేవారు

నాన్నగారు ఎక్కడ వున్నారు?

సుగుణ తలవంచుకుని మౌనంగా వుండిపోయింది

ఏమైంది సుగుణా?

నాన్నగారు నాకు అన్యాయం చేశారు మాస్టారూ!'

ఆమె వదనంలో దిగులు చోటు చేసుకుంది అలా కొన్ని క్షణాలు ఆమె వైపు చూస్తుండిపోయాను నున్నటి మెడలో నల్లపూసల మధ్య మంగళసూత్రం దీపం వెలుగులో తళుక్కున మెరిసింది

మీ ఆయన ఏం చేస్తుంటారు? అని అడిగాను

ఆమె ముఖం మరింత వివర్ణమైంది

వ్యాపారం! అంది మెల్లగా

అలాగా మీ ఆయన నీతో రావటంలేదా?

వచ్చారు కాని ఇందాక స్టేషన్లో కాఫీకని క్రిందికి దిగారు ట్రయిన్ కదలటం చేత వేరే కంపార్ట్‌మెంట్లో ఎక్కి వుంటారు నిర్లక్ష్యంగా చెప్పిన ఆమె సమాధానానికి ఆశ్చర్యపోయాను

భర్త ట్రయిన్ మిస్ అయ్యాడన్న విచారం ఆమెలో ఏమాత్రం కన్పించటంలేదు

మీకింకా పెళ్ళి కాలేదా?? అని అడిగింది కళ్ళు తుడుచుకుంటూ

అప్పుడే ముసలివాణ్ణయి పోయాననుకొన్నావా? నాకింకా నిండా నలభై కూడా లేవుగా! నా మాటలకు సుగుణ కిసుక్కున నవ్వేసింది

రైలు స్టేషన్లో ఆగింది

కిటికీలోంచి ప్లాట్‌ఫారమ్ వైపు చూడసాగాను

'ఈ ఉంగరం చాలా బాగుందండి!' అంది సుగుణ నా వ్రేలికి వున్న ఉంగరాన్ని పట్టుకొంటూ

ఆమె చల్లటి స్పర్శ తగలగానే నాకేదో వింత అనుభూతి కల్గింది

చిన్నప్పుడు ఇదే మాట సుగుణ ఎన్నోసార్లు అనేది ఆమె దృష్టి అంతా ఉంగరమ్మీదే వుండేది అప్పుడప్పుడనేది కూడా 'మాస్టారూ! నాకీ ఉంగరాన్ని యిచ్చివేస్తారా?' అని

'నీ పెళ్ళికి తప్పకుండా ఇలాంటి ఉంగరాన్ని ప్రజంట్ చేస్తాన్లే!' అనేవాణ్ణి నేను

ఇది అప్పటి ఉంగరమేనా మాస్టారూ? ఈ నీలిరంగు రాయి చూశారా? ఇంకా కాంతి తగ్గలేదు అంది నా చేతిని తన చేతుల్లోకి తీసుకొంటూ

ఇక్కడా సాగించావ్ నీ వ్యవహారం అన్న మాటలు విన్పించగానే వెనక్కి తిరిగి చూశాను

నల్లటి శరీరం -

ఎర్రగా నిప్పులా మండుతున్న కళ్ళు

మశూచి మచ్చలు పడ్డ ముఖం

చటుక్కున సుగుణ నా చేతిని వదిలేసింది

నేను తప్పుచేసినవానిలా మౌనంగా వుండిపోయాను

నీకెన్నిసార్లు చెప్పానే? ప్రయాణం చేసేటప్పుడు పరాయి వాళ్ళను పల్కరించవద్దని! అంటూ సుగుణను మందలించాడు ఆ ఆకారం ఆమె భర్త అని తెల్సుకోడానికి నాకెంతో సేపు పట్టలేదు

కాకి ముక్కుకు దొండపండు!

దేవుడు అన్యాయం చేశాడు

మీరేమీ అనుకోకండి సార్! మా ఆవిడకు ఉంగరాలంటే చాలా ఇష్టం అయిదేళ్ళ క్రితం అయిదు వేళ్ళకు అయిదు ఉంగరాలు పెట్టుకుని ప్రయాణం చేస్తుంటే దోపిడి దొంగలునెత్తిమీద చావు దెబ్బలు కొట్టి బంగారాన్ని దోచుకుపోయారు అప్పట్నుంచీ మతిస్థిమితం తప్పింది అందమైన ఉంగరం కన్పించినపుడల్లా నా ఉంగరం నా ఉంగరం ' అంటూ వెంటపడుతుంది సారీ! అన్నాడు

సుగుణ వైపు చూశాను

తల వంచుకుని వుంది

మీరెక్కడ వరకు వెళ్ళాలి? అని అడిగాడు అతను

నా సీటు వైపు చూస్తూ

వచ్చే స్టేషన్లో దిగిపోతాను సారీ! ఇది మీ సీటు అనుకొంటా! అంటూ లేవబోయాను

పర్వాలేదండి! కాస్సేపు సర్దుకొంటాన్లే! అంటూ సుగుణ ప్రక్కనే కూర్చున్నాడు

మీరెక్కడికి? అని అడిగాను

మద్రాసు అన్నాడు సిగరెట్ వెల్గిస్తూ

సుగుణ దిగులుగా కూర్చుంది

నన్ను భర్తకు పరిచయం చేయకుండా ముభావంగా ఎందుకు వుందో కారణం వూహించలేకపోయాను

భర్త ముందు ఫ్రీగా మూవ్ కాలేకపోతుందేమిటి?

భర్తంటే భయమా?

లేక అతను అనుమానపు మనిషా?

అయినా అతని ప్రవర్తనకూడా అర్థం కావటంలేదు


సుగుణకు పిచ్చి పట్టిందన్నాడు

పిచ్చివాళ్లకు అందరూ పిచ్చివాళ్లలానే కన్పడతారు

కొంపతీసి ఇతను పిచ్చివాడు కాదు కదా?

అర్థంకాని ప్రశ్నలతో మనసు వికలమైంది

ఆలోచిస్తూ ఆలోచిస్తూ అలా నిద్రలోకి జారిపోయాను



మీరు దిగాల్సిన స్టేషన్ వచ్చిందండి అంటూ అతను భుజం తట్టి లేపేసరికి కంగారుగా లేచి నిలబడి బ్రీఫ్‌కేసును అందుకొన్నాను సుగుణ నిద్రపోతూంది

నేను మెల్లగా దిగి ప్లాట్‌ఫారమ్మీదికి వచ్చాను బయటకు వచ్చి రిక్షా ఎక్కి ఇంటికి చేరుకొన్నాను సబ్బుతో ముఖం కడుక్కుంటుండగా గమనించాను నా వ్రేలికి వున్న ఉంగరం మిస్ అయిందన్న విషయం

★ ★ ★ ★

ఇది జరిగిన పది రోజులకు నా పేరుతో ఓ కవరు వచ్చింది

విప్పి చూశాను

ప్రియమైన మాస్టారికి నమస్కారములు మీరు నన్ను అసహ్యించుకొంటున్నారు కదూ? నన్ను దొంగ క్రింద జమకట్టారు కదూ! మీరేమనుకొన్నా పర్వాలేదు కాని ఆ పరిస్థితుల్లో నేనలా ప్రవర్తించక తప్పలేదు మంచి మనిషిని కూడా చెడగొట్టేవి పరిస్థితులే మాస్టారూ! మనిషి ప్రవర్తన మీద పరిస్థితుల ప్రభావం ఎల్లప్పుడూ ఉంటుంది అందుకు ఉదాహరణ నా జీవితమే నాన్నగారు చనిపోవటంతో నేను అమ్మ దిక్కులేని వాళ్లమయ్యాం నాన్నగారి మరణం వలన బీమా డబ్బు వచ్చింది ఆ డబ్బుతో మామయ్య నన్ను ఓ దౌర్భాగ్యునికి కట్టబెట్టాడు ఏ భార్యా భర్తను అలా పిలవకూడదు నాకు తెలుసు! కాని అతను దుర్మార్గుడు భార్య అందచందాలను తన వ్యాపారానికి ఉపయోగించుకొంటున్న నీచుడు

అతని వ్యాపారమేమిటని ఆలోచిస్తున్నారా? మీరు వార్తల్లో చదువుతుంటారు అప్పుడప్పుడు బస్సులలోను రైళ్లలోను సూట్‌కేసుల దొంగతనాలు జరుగుతున్నాయని ఎవ్వరికి అనుమానం రాకుండా ప్రయాణీకుల్లా రైళ్లలో ప్రవేశించడం అవకాశం చూసుకొని అందుబాటులో వున్న వస్తువులను ఎత్తుకు పోవటం ఎవ్వరికి అనుమానం రాకుండా భార్యను కూడా ప్రయాణీకురాలిగా వెంట తీసుకు వెళ్లటం అల్లరి అవుతుందేమో అని అనుమానం వచ్చినపుడు



మదరాసులోని అమెరికన్ కాన్సల్ జనరల్ డాక్టర్ జాన్ ది స్టెంపెల్ ఇటీవల కొండపల్లిలోని ఆంధ్రప్రదేశ్ హెవీ మెషినరి అండ్ ఇంజనీరింగ్ లిమిటెడ్ పాక్టరిని సందర్శించి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె ఆర్ కె మూర్తి, కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ ఆర్ పి అగర్వాల్‌తో చర్చలు జరిపిన సందర్భంలో తీసిన చిత్రం

## నన్ను క్షమించరూ..

బార్యకు మతిస్థిమితం లేదని ఓ కట్టు కథ చెప్పటం అదండీ నా బర్త చేస్తున్న ఉద్యోగం ఈ విషవలయంలోంచి నేను బయటపడాలి షి దయవలన నేను టెన్త్ పాసయ్యాను ఈనాడు ఆ

చదువె నాకు ఆదారం హైదరాబాదులో నాకో స్నేహితురాలు వుంది ఓ ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం యిప్పిస్తానంది అయితే వెయ్యి రూపాయలు ఎవరికో లంచం యివ్వాలట నేను చిన్నప్పట్నుంచి ఇష్టపడుతున్న ఉంగరం నాకీ రోజు జీవితాన్ని ప్రసాదించింది మి ఉంగరాన్ని

తాకట్టుపెట్టి వెయ్యి రూపాయిలు తెచ్చుకొని కొత్త ఉద్యోగంలో నేడే ప్రవేశించాను నేను కష్టపడి సంపాదించుకొన్న సొమ్ముతో మి ఉంగరాన్ని త్వరలోనే మికు అందజేస్తాను మిరు చేస్తున్న ఉద్యోగాన్ని గుర్తుంచుకొని ఈ లెటర్ వ్రాస్తున్నాను పూర్తి అడ్రసు వ్రాయటంలేదు ఈ ఉత్తరం మికు చేరుతుందో లేదో నాకు తెలియదు చేరితే మిరు జవాబు వ్రాయండి చేరకపోతే శాశ్వతంగా 'సుగుణ దొంగ' అన్న అబిప్రాయం మి మనసులో వుండిపోతుంది ప్లీజ్! నన్ను క్షమించరూ? సుగుణ □

## విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి గారికి 'దైవజ్ఞ రత్న' బిరుదు

**ఆంధ్రసచిత్ర వారపత్రిక పాఠకులకి వారఫలాలు అందిస్తున్న విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి గారికి 'ఆలిండియా ఆస్ట్రలాజికల్ అసోసియేషన్', ఆంధ్రప్రదేశ్ హైదరాబాదువారు ఇటీవల దైవజ్ఞ రత్న బిరుదుని ఇచ్చి సత్కరించారు**

## శివరంజని ఆర్ట్స్ అసోసియేషన్ దశమ వార్షికోత్సవం


విశాఖపట్నం శివరంజని ఆర్ట్స్ అసోసియేషన్ దశమ వార్షికోత్సవం ఇటీవల జరిగింది సభకు ప్రొఫెసర్ బి వి ఎస్ పాత్రుడు అధ్యక్షత వహించారు చలన చిత్ర నిర్మాత శ్రీ ఎం ప్రబాకరరావు ముఖ్య అతిదిగా పాల్గొన్నారు

సభలో శ్రీయుతులు సలాది కనకారావు, దాడి వైకుంఠరావు, (సంస్థ అధ్యక్షులు) కొట్రా మల్లికార్జున శర్మ, కొసనా, శ్రీమతి సాలురి శేషమాంబ ప్రభృతులు ప్రసంగించారు. తొలుత సంస్థ సహాయ కార్యదర్శి శ్రీ పి సద్గుణరావు స్వాగతం పలికారు కార్యదర్శి కుమారి వై మాదవి నివేదిక సమర్పించారు శ్రీ వొంపోలు గోపాలకృష్ణ ప్రార్థనాగీతంతో మొదలైన సభ శ్రీ విన్నకోట సత్యన్నారాయణ వందన సమర్పణతో ముగిసింది సభానంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి

## అవీ ఇవీ అన్నీ

## "బౌ నా" అస్తమయం

అసంఖ్యాక చిత్రాలకి స్థిర ఛాయాగ్రాహకుడిగా పని చేసిన జానా సెప్టెంబరు 12న మదరాసులో హృద్రోగంతో మరణించారు ఈయన వయస్సు 58 సంవత్సరాలు ఈయన అసలు పేరు తోట సత్యనారాయణ. స్వర్గీయ ఉదయ శంకర్ నిర్మించిన



కల్పన నృత్య ప్రధాన చిత్రంతో ఈయన సినిమారంగంలో ప్రవేశించారు బెంగాలీ బాషలో బౌనా అంటే పొట్టి మనిషి ఉదయ శంకర్ ఈయన్ని అలా పిలవడంతో ఆ పేరే ఆయనకి స్థిరమై పోయింది బౌనా మామగారు ప్రముఖ రంగస్థలోపాసకులైన కీ శే పి సూరిబాబు బార్య శ్రీమతి రేవతి, కుమార్తె డా రేఖ, కుమారుడు గిరిష్ అసంఖ్యాక మిత్రులని దుఃఖసాగరంలో ముంచి నిదనులైన బౌనా పలు చిత్రాలలో హాస్యనటుడిగా కూడా ప్రశంసలని అందుకున్నారు

## శ్రీమతి మంధా లలిత మృతి

ప్రముఖ రచయిత శ్రీ మంధా వెంకటరమణారావు బార్య శ్రీమతి లలిత సెప్టెంబరు 8వ తేదీ రాత్రి రూర్కేలాలో మరణించారు కొంత కాలంగా ఈమె శ్వాసనాళ సంబంధమైన రుగ్మతతో బాదపడుతున్నారు ఈమె వయస్సు 49 సంవత్సరాలు శ్రీమతి లలిత కూడా మంచి రచయిత్రి 1964 లో ఆంధ్రప్రబ సచిత్రవారపత్రిక నిర్వహించిన ఉగాది కదల పోటీలో ఈమె రాసిన నిస్పృహ కదకి మొదటి బహుమతి లభించింది బర్త, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు మూడవ కుమార్తెకి ఇంకా వివాహం కాలేదు □